షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 244 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 16 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 244 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 16 july 2024 PAGES : 8 PRICE : 5/-



## ఇక చూస్కోండి!

- నా ఓపికను పరీక్షించొద్దు..
- చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్
- రాష్ట్రంలో చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా ఉంటుంది
- 'ఏపీలో ఎవరైనా ఇంకా మత్తులో ఉంటే వారికి గట్టి హెచ్చరికలు చేస్తున్నా
- ఇంకా నా ఓపిక, సహనాన్ని పరీక్షిస్తున్నారు
- ఇలాంటి వారికి ఎలాంటి షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలో ఇస్తాను..
- 'ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు ఉంటాయి
- నేరస్థులు, దోపిడీదారులను కఠినంగా శిక్షిస్తాం.

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై సీఎం నారా చంద్రబాబు తొలిసారి స్పందించారు. సోమవారం నాడు సెక్రటేరియట్‌లో గత ప్రభుత్వం గనుల శాఖలో చేసిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా.. శాంతి భద్రతలు, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై కూడా మాట్లాడారు. రాష్ట్రంలో చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. అంతేకాదు.. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారికి సీబీఎన్ స్ట్రాంగ్ - మిగతా3లో

# కొత్త విధానంతో వైసీపీ దోపిడీ

- గత ప్రభుత్వం అవినీతి ద్వారా సహజ వనరులు ఎలా దోచుకుంది?
- పర్యవరణానికి ఎలాంటి ఇబ్బందులు గురించేసింది?
- గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం సహజవనరులు దోపిడీ చేసింది
- గత ప్రభుత్వం అడవులను కూడా ధ్వంసం చేసింది
- భూములు, ఖనిజాలు, అటవీ సంపద దోపిడీ జరిగింది
- వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంతో దోపిడీ జరిగిందని విమర్శలు



**అమరావతి**

వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి లెక్కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయటపెడుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు (సోమవారం) ఏపీ సచివాలయంలో శ్వేతపత్రాలను సీఎం విడుదల చేశారు. తాజాగా సహజ వనరులైన భూములు, గనులు, అటవీ సంపదపై విడుదల చేశారు. స్వయంగా సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం అవినీతి ద్వారా సహజ వనరులు ఎలా దోచుకుంది..? పర్యవరణానికి ఎలాంటి ఇబ్బందులు గురించేసింది..? అనే విషయాలను పూసగుచ్చినట్లుగా వివరిస్తున్నారు. గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం సహజవనరులు దోపిడీ చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం అడవులను కూడా ధ్వంసం చేసిందని ఆరోపించారు. భూములు, ఖనిజాలు, అటవీ - మిగతా3లో



## 228 కేజీల బంగారం మాయం?

- కేదార్‌నాథ్ ఆలయంలో 228 కేజీల బంగారం కనిపించడం లేదు: జ్యోతిర్మఠ్ శంకరాచార్య సంచలన వ్యాఖ్యలు
- కేథార్‌నాథ్‌లో బంగారం కుంభకోణం జరిగిందన్న అవిముక్తేశ్వరానంద
- ఢిల్లీలో కేథార్‌నాథ్ ఆలయ నిర్మాణాన్ని నిరసిస్తూ సంచలన వ్యాఖ్యలు
- ఉద్ధవ్ ఠాక్రేను కలిసిన అనంతరం ఆసక్తికర వ్యాఖ్యలు

## కుప్పంలో వైసీపీ ఖాళీ



*కుప్పం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డా..! 1989 నుంచి చంద్రబాబును తిరుగులేని నాయకుడిగా నిలబెట్టిన నియోజకవర్గం. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గెలిచినా, ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కుప్పంలో పట్టు కోసం ప్రయత్నం చేసింది. సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డింది. ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లాలో చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా నడిచింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు భారీ మెజారిటీకి గండి కొట్టిన వైసీపీ చంద్రబాబు విజయాన్ని మాత్రం నిలువరించ లేకపోయింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీ పట్టు సాధించింది. కుప్పం మున్సిపాలిటీ తోపాటు అన్ని మండలాలపై పట్టు నిలుపుకుంది.*

## మోదీ పక్కన నిల్చుని ఫొటో దిగాలని కోరుకోను

- జనసేన ప్రజాప్రతినిధులకు నేడు మంగళగిరిలో సన్మానం
- హాజరైన జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తాను మోదీ హృదయంలో ఉన్నానని వ్యాఖ్య



**అమరావతి**

ఇవాళ మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన మొత్తం 21 మంది గెలిచారని సంతోషం వ్యక్తం చేశారు. ఐదు కోట్ల మంది ప్రజలు ఏకతాటిపైకి వచ్చి అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అన్నారు. తాను నటించిన సినిమాల గురించి కూడా పెద్దగా మాట్లాడనని, కానీ ఇది ప్రజలకు - మిగతా3లో

# సైలెంట్ మోడ్‌లోకి వైసీపీ

- విశాఖ వైసీపీ విలవిల..
- ఎక్కడా కనిపించని వైసీపీ నేతలు
- అధికారంలో ఉండగా రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన జిల్లా నేతలు
- ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు.



**అమరావతి**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ నేతలు పూర్తి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అధికారంలో ఉండగా రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన జిల్లా నేతలు? ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. దాదాపు నెల రోజులుగా చాలా మంది లీడర్లు బయటకే రావడం లేదు. తమ ఓటమికి కారణాలేంటనే కనీస సమీక్ష కూడా చేయడం లేదు. ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉండగా, మంత్రి పదవులను అనుభవించిన వారు ఎక్కడా కనిపించకపోవడం పార్టీలో హాట్‌టాపిక్‌గా మారుతోంది.విశాఖ జిల్లాలో వైసీపీకి ఎందరో నాయకులు ఉన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా, విశాఖను పరిపాలన రాజధాని చేస్తామని ఎంతో హడావిడి చేసింది. స్థానిక నేతలకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పెద్దపీట వేసింది. మాడుగుల మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌లకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించింది వైసీపీ.ఐతే ఈ ముగ్గురూ ఈ ఎన్నికల్లో ఓడినా.. అమర్‌నాథ్ తప్ప, మిగిలిన ఇద్దరూ ఆచూకీ లేకుండా పోయారని క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రుషికొండ ప్యాలెస్‌పై తెగ హడావుడి చేస్తే? అమర్‌నాథ్ తప్ప ఏ ఒక్క వైసీపీ నేత కూడా - మిగతా3లో

## రాజ్యసభలో తగ్గిన బీజేపీ సంఖ్యాబలం

- మెజారిటీకి 12 సీట్ల దూరంలో ఎన్డీయే
- శనివారంతో ముగిసిన నలుగురు నామినేటెడ్ ఎంపీల పదవీకాలం
- 86కు తగ్గిన బీజేపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య
- 101కి పడిపోయిన ఎన్డీయే కూటమి సంఖ్యాబలం
- రాజ్యసభలో ప్రస్తుత మేజిక్ ఫిగర్ 113
- బిల్లుల ఆమోదానికి ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉంటుందంటున్న రాజకీయ నిపుణులు

# వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంతో దోపిడీ

-మొదటిపేజీ తరువాయి

సంపద దోపిడీ జరిగిందని, వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంతో దోపిడీ జరిగిందని విమర్శలు చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలు చేశారని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణం పేరుతో వైసీపీ నేతలు దందాలకు దిగారని సీఎం చంద్రబాబు ఆరోపణలు చేశారు.

**పంచభూతాలను దోపిడీ చేశారు...**

"అవినీతి ద్వారా సహజవనరులు ఎలా దోచుకుంటారు, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు తెస్తారో చూశాం. గత ప్రభుత్వంలో పంచభూతాలను దోపిడి చేశారు. భూములు లిటిగేషన్ తెచ్చి కొట్టేయడం. గతంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసును సైతం ఏర్పాటు చేసి అడవులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. అయితే ఇప్పుడు అడవులను కూడా వైసీపీ నేతలు ధ్వంసం చేశారు. ఇప్పుడు నేను చెప్పే రికార్డులు ఒకవంతు అయితే వాస్తవానికి మూడు, నాలుగు రెట్లు విధ్వంసం జరిగింది. పట్టణప్రాంతాల్లో ఉన్న భూములు అంటే ఉదాహరణకు కావాలి, నెల్లూరు, ధర్మవరంలో కూడా మార్నింగ్ వాక్ పేరుతో దోచేశారు. హౌస్ సైట్స్ పేరుతో ఈ దందాను నడిపించారు. ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి ఆఫీసులు పేరుతో కట్టేశారు. చివరకు ల్యాండ్‌ను ఎవ్వరిని అడకుండా దోచేసేందుకు ఓ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తెచ్చారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రామానాయుడు స్టూడియోపై కన్ను..**

"విశాఖపట్నంలో ఇచ్చిన రామానాయుడు స్టూడియోను రెసిడెన్షియల్ అని చూపించి కొట్టేయాలని చూశారు. చివరకు సుప్రీకోర్టుకు వెళ్లారు. హయగ్రీవ భూములు అప్పటి స్థానిక ఎంపీ, శారదాపీఠం, షాహీ హియరింగ్ కాలనీల పేరుతో



కొట్టేయాలని చూశారు. దస్పల్లా భూములు బలవంతంగా ట్విస్ట్ చేసి అక్కడ భూములు కొట్టేసి నిర్మాణాలు చేశారు. ఎంవీవీ, ఎంవీకే హౌసింగ్ పరుతో అసంబద్ధమైన ఒప్పందాలు చేసుకొని కొట్టేశారు. ఒంగోలులో ఎన్నో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తే 77 మందిపై కేసులు పెట్టారు. ఇది విచారణలో ఉంది. చివరకు తిరుపతిలో సెటిల్మెంట్ ల్యాండ్‌లు, మఠం భూములను 22ఏ ఉపయోగించి కొట్టేశారు" అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**పుంగనూరులో 982ఎకరాల దోపిడీ..**

"ఎవ్వరి భూమి అయినా 22ఏ పెట్టి వీరు రిజిస్ట్రేషన్ చేయించుకొని మార్చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో 982ఎకరాలు పుంగనూరులో అరాచకంగా ఇచ్చేశారు. రైత్వారీ పట్టాలు ఇచ్చి ఇచ్చేశారు. 10వేల ఎకరాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ భూములు అసెన్డ్ ల్యాండ్ పేరుతో ఆక్రమించారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే డిసైడ్ చేస్తారు. వాటికి ఎక్కువ రేటు పెట్టి కొట్టేశారు. ఆవభూములు, ఊరుకు దూరంగా ఉన్న భూములు, పొలాలకు వెళ్లే భూములు, శ్మశానాలు కూడా ఇళ్లనిర్మాణానికి ఇచ్చారు. 361 ఎకరాలు 161 కోట్ల రూపాయలుకు ఇచ్చారు. నివాసయోగ్యం కాని భూములు ఇచ్చారు. 286ఎకరాలను రూ.185కోట్లుకు కొనుగోలు చేశారు. గన్నవరంలో కూడా మార్కెట్ రేట్ల కంటే 5 రెట్లు ఎక్కవ ఇచ్చి దోచేశారు" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మైనింగ్ విషయంలో శ్వేతపత్రం**

" ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అనే ఓ చట్టాన్ని తెస్తున్నాం. ఇందులో నిరూపించుకోవవాల్సిన బాధ్యత గ్రాబర్‌కు ఉంటుంది. గుజరాత్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2020 లైన్స్ లోనే ఈ చట్టం తెస్తాం. మైనింగ్ విషయంలో భారీగా పెనాల్టీ వేసి ఇబ్బందులు పెట్టారు. ఒక్క మైనింగ్ విషయంలోనే రూ.20వేల కోట్లు దోపిడీ చేసి ఉండొచ్చు అయితే అంతకు మించి అవినీతి చేసి ఉంటారు. ఇసుక మైనింగ్‌లో రూ.7వేల కోట్లు, డబ్బులు ఎగ్గొట్టాలని చూస్తున్నారు.ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసి కేసును ఆగస్టు నెలకు వాయిదా వేసింది. టార్గెట్ చేసి ఫైన్లు వేయడం, నిబందనలు పాటించకుండా మైనింగ్‌లో దోపిడీ చేశారు. 2016లో ఉచిత ఇసుక ఉండేది నిర్మాణ రంగానికి బూస్టు ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇసుక నియంత్రణ చేసి 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉద్యోగాలు లేకుండా చేశారు. 130మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు

# కుప్పంలో వైసీపీ ఖాళీ...

**తిరుపతి :** కుప్పం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డా..! 1989 నుంచి చంద్రబాబును తిరుగులేని నాయకుడిగా నిలబెట్టిన నియోజకవర్గం. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గెలిచినా, ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కుప్పంలో పట్టు కోసం ప్రయత్నం చేసింది. సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డింది. ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లాలో చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా నడిచింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు భారీ మెజారిటీకి గండి కొట్టిన వైసీపీ చంద్రబాబు విజయాన్ని మాత్రం నిలువరించ లేకపోయింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీ పట్టు సాధించింది. కుప్పం మున్సిపాలిటీ తోపాటు అన్ని మండలాలపై పట్టు నిలుపుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రదర్శించాలని భావించిన వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. చంద్రబాబుకు గట్టి పోటీని ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసింది. ఎన్నో ప్రలోభాలకు ప్రయత్నించింది. అయితే లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా క్యాంపెయిన్ చేసిన టీడీపీ కేడర్ కుప్పంలో వరుసగా చంద్రబాబుకు ఎనిమిదో విజయాన్ని అందించింది. దాదాపు 50 వేల మెజారిటీ తో కుప్పం చంద్రబాబును నాలుగో సారి సీఎంను చేసింది. దీంతో ఒక్కసారిగా కుప్పంలో పొలిటికల్ సీన్ రివర్స్ అయింది.గత 5 ఏళ్లలో కుప్పంలో టీడీపీని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నం చేసిన వైసీపీని ముప్పుతిప్పలు పెట్టేందుకు టీడీపీ శ్రేణులకు ఛాన్స్ దొరికింది. రివర్స్ గేమ్ ఆడేందుకు టీడీపీ కేడర్ కూడా సన్నద్ధం అయ్యింది. ఈ నేపథ్యంలోనే కుప్పంలో టిడిపి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తుంది. అయితే ఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలు, సానుభూతిపరులు నెల రోజులుగా కుప్పంకు దూరంగానే ఉండటంతో రివెంజ్ పాలిటిక్స్‌కు ఇంకా పూర్తిగా తెర తీయని



పరిస్థితి నెలకొంది. వైసీపీ ఓడిపోయిన తరువాత కుప్పం ముఖం చూడాలంటేనే భయపడే పరిస్థితి ఆ పార్టీ నేతలకు ఎదురైంది. కుప్పంకు రాకుండా దూరం నుంచే పరిస్థితిని అంచనా వేసుకుంటున్న వైసీపీ నేతలు సేఫ్ జోన్ లో ఉండాలని భావిస్తున్నారు. టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యంగా కుప్పం మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్లు గంప గుత్తుగా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు టీడీపీ హై కమాండ్ ను కలిసేందుకు ఆ పార్టీ గేటు ముందు వెయిట్ చేస్తున్నారు. కుప్పం మునిసిపాలిటీ లో 25 వార్డులు ఉండగా ఆరుగురు టీడీపీ కౌన్సిలర్లు ఉండగా, 19 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉన్నారు. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తోపాటు 11 మంది కౌన్సిలర్లు పసుపు కండువా కలుపుకునేందుకు హై కమాండ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, గ్రీన్ సిగ్నల్ లేకపోవడంతో వెయిటింగ్ లో ఉన్నారు. మరికొద్ది మంది టీడీపీలో చేరేందుకు అవకాశం వస్తే చాలు అనుకున్నట్లు సైకిల్ పై సవారీకి సిద్ధమైయ్యారు.తెలుగుదేశం పార్టీ హై కమాండ్ వలసలకు తలుపులు తీస్తే పార్టీ పిర్యాయింపులకు సిద్ధంగా ఉన్న వైసీపీ కౌన్సిలర్లు, పార్టీ నేతలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు, దాడులు, కేసులకు గురైన టీడీపీ నేతలు వైసీపీ లీడర్స్ ఎంట్రీకి బ్రేకులు వేస్తున్నారు. అధికారంలో ఉండగా కుప్పంలో టీడీపీ శ్రేణులను అన్ని విధాలా ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేర్చుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే టీడీపీ వైపు చూస్తున్న కుప్పం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆసుపత్రిపై దాడి చేసి రాకను ముందుగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వైసీపీ నేతలకు టీడీపీలో ఎంట్రీకి ఛాన్స్ లేదన్న సంకేతాన్ని ఇచ్చారు.ఇక కుప్పంలో వైసీపీ నే కనిపించకుండా చేయాలంటే ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో పాటు నేతలకు గాలం వేసి తీరాల్సిందేనన్న ఆలోచన కూడా ఆ పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అదే జరిగితే ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు క్యూ కట్టే వైసీపీ నేతల సంఖ్యతో ఆ పార్టీ కుప్పంలో ఖాళీ అవుతుందన్న చర్చ నడుస్తోంది. ఇదే జరిగితే కుప్పంలో రివర్స్ గేమ్ తో వైసీపీ ఇరుకున పడక తప్పదేమో అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# జీపీఎస్ పై ఉద్యోగుల ఆగ్రహం

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఊహించని షాక్ తగిలింది. జీపీఎస్ అమలుకు తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (జీపీఎస్) అమలపై రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దీనిపఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సీపీఎస్, జీపీఎస్‌ను సమిక్షంచి ఆమోదయోగ్య మైన పరిష్కారం చేస్తామని టీడీపీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న చంద్రబాబు, అధికార బాధ్యలు చేపట్టిన నెలకే గెజిట్ విడుదల చేయడమేంటనీ ప్రశ్నిస్తున్నాయి.

**2023 అక్టోబర్ 20 నుంచే అమలులోకి**

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్ గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (ఏపీజీపీఎస్)లోకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం శు క్రవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2023 అక్టోబర్ 20 నుంచే జీపీఎస్ అమలులోకి వస్తుందని గెజిట్‌లో పేర్కొంది. జీపీఎస్ చట్టం–2023లోని చాప్టర్ 1లోని సెక్షన్ 1, సబ్ సెక్షన్ (3) ప్రకారం ఈ గెజిట్ విడుదల చేసినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ పేరు మీదుగా గెజిట్ విడుదల అయింది.జీపీఎస్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార బాధ్యతలు తీసుకున్న జూన్ 12నే జీవో నెంబర్ 54ను విడుదల చేశారు. అయితే ఈ జీవోను బయటికి రాలేదు. శు క్రవారం విడుదల చేసిన గెజిట్‌లో జూన్ 12వ తేదీనే జీవో నెంబర్ 54 విడుదల చేశామని పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీపీఎస్‌ను రద్దు చేస్తానని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కానీ సీపీఎస్‌ను రద్దు చేయలేదు. దీంతో సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. 2022 ఫిబ్రవరి 3న విజయవాడలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కదం తొక్కారు. భారీగా హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయలతో విజయవాడలో ప్రభంజనం సృష్టించారు. దీంతో దిగొచ్చిన ఏపి ప్రభుత్వం సీపీఎస్‌పై కమిటీ వేసేందుకు సిద్ధపడింది. ఈ క్రమంలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయల మధ్య విభజనకు కూడా ప్రభుత్వం పూనుకుంది. దీంతో ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయలు కన్నెర్ర చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం 2022 ఏప్రిల్ 25న కమిటీ వేసింది. ఈ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదితమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపింది. అనంతరం ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు సూచిస్తూ నివేదిక ఇచ్చింది. దానికనుగుణంగా సీపీఎస్ స్థానంలో జీపీఎస్ తీసుకొచ్చింది. దీన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు




తీవ్రంగా వ్యతిరేకించాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి.అయితే ఇటీవలే జరిగిన (2024 మే 13న) ఎన్నికల మ్యానిఫెస్టోలో టీడీపీ అధినేతగా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చారు. ప్రజాగళం పేరుతో విడుదల చేసిన టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టోలో కూడా సీపీఎస్, జీపీఎస్‌పై పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి పునఃసమీక్ష చేయలేదు. ఇదే సమయంలో జీపీఎస్ అమలుపై అధికార బాధ్యతలు చేపట్టిన రోజే (జూన్ 12న) జీవో నెంబర్ 54 తీసుకొచ్చారు. సరిగ్గా నెల రోజుల తరువాత శుక్రవారం రాత్రి (జులై 12న) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మండిపడుతున్నాయి. అయితే ఈ గెజిట్ పై ప్రభుత్వంలోని పెద్దలు స్పందించాల్సి ఉంది?!

రద్దు చేయాల్సిందేః యూటీఎఫ్ నేతలు డిమాండ్

జీపీఎస్ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటీఫికేషన్ దుర్మార్గమని, దీన్ని వెంటనే రద్దు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఇదొక దుర్మార్గమైన చర్యఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడమే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని తెలిపారు.

## ఇక చూస్కోండి..!

-మొదటిపేజీ తరువాయి

వార్నింగ్ కూడా ఇచ్చారు.

**ఇక చూస్కోండి..!**

'ఏపీలో ఎవరైనా ఇంకా మత్తులో ఉంటే వారికి గట్టి హెచ్చరికలు చేస్తున్నాం. ఇంకా నా ఓపిక, సహనాన్ని పరీక్షిస్తున్నారు. ఇలాంటి వారికి ఎలాంటి షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలో ఇస్తాను.. అది ప్రజలందరూ చూస్తారు. నంద్యాలలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన.. విజయనగరంలో ఆర్నెళ్ల పసికందుపై అత్యాచార ఘటన సభ్య సమాజం తలదించుకొనేలా ఉంది. ఈ కేసులు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరిత గతిన విచారణ చేయాలి. బాధిత కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి చూస్తే.. ఇకపై ఇలాంటి ఘటనలు పాల్పడే వారికి కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పేశారు.

**ఎవ్వరినీ వదలను..!**

'ఎర్రచందనం స్మగ్లర్లపై కఠిన చర్యలు ఉంటాయి. నేరస్థులు, దోపిడీదారులను కఠినంగా శిక్షిస్తాం. బాండ్లు, రేషన్ బియ్యంలో అక్రమాలు జరిగాయి. దొంగకు తాళాలు ఇచ్చి దోచుకునేలా గత ప్రభుత్వం చేసింది. పర్యావరణాన్ని దెబ్బతీస్తే భావితరాలు దెబ్బతింటాయి. ప్రకృతి సంపద ప్రజలకు చెందాలి. గనుల బాధితులు ముందుకు వచ్చి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. ఎర్రచందనం దొంగ రవాణా కోసం అక్రమాలు జరిగాయి. ఎర్రచందనాన్ని చైనాకు దొంగ రవాణా చేశారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని తగ్గించారు. ఎర్రచందనం స్మగ్లర్లను వైసీపీ నేతలు ప్రోత్సహించారు. స్మగ్లర్లను ప్రోత్సహించడం సమాజానికి ప్రమాదం. పల్నాడు జిల్లాలో ఇష్టానుసారం అటవీసంపద దోపిడీ జరిగింది. రుషికొండ కట్టడాలు.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే. అడవులను మింగేసిన అనకొండలను శిక్షిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## మోదీ పక్కన నిల్చుని ఫొటో దిగాలని కోరుకోను

-మొదటిపేజీ తరువాయి

సంబంధించిన విజయం కాబట్టి ఇవాళ మాట్లాడుతున్నానని తెలిపారు. ఇక, తాను ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో ఉన్నానని, ప్రత్యేకంగా ఆయన పక్కన నిల్చుని ఫొటో తీయించుకోవాలని కోరుకోనని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎక్కడైనా మోదీని కలిస్తే 60 సెకన్ల కంటే ఆయనతో ఎక్కువ సేపు మాట్లాడనని, ఆ స్థాయి వ్యక్తి ఎంతో బిజీగా ఉంటారని, అలాంటి వ్యక్తి సమయం వృథా చేయరాదని భావిస్తానని వెల్లడించారు. తన స్వార్థానికి తాను ఏమీ అడగనని, ఇప్పటివరకు ప్రధానిని ఏమీ అడగలేదని, కానీ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల కోసం ఇక అడుగుతానని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని, విశాఖ రైల్వే జోన్ కావాలని, 20 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతానని పవన్ వివరించారు. జనసే పార్టీలో చాలామంది పదవులు అడుగుతున్నారని, ఒక్క టీటీడీ చైర్మన్ పదవినే 50 మంది అడిగారని వెల్లడించారు.

## సైలెంట్ మోడ్‌లోకి వైసీపీ

-మొదటిపేజీ తరువాయి

పల్లెత్తు మాటాడలేదు. దీంతో వైసీపీ ఆత్మరక్షణలో పడిపోవాల్సివచ్చింది. పార్టీ అధికారంలో ఉండగా అధికారం అనుభవించిన నేతలు? ఓటమి తర్వాత సైలెంట్ అవడాన్ని కార్యకర్తలు ఆక్షేపిస్తున్నారు.రాష్ట్రంలో జిల్లాలకు జిల్లాల్లోనే వైసీపీ తుడిచిపెట్టుకుపోగా, విశాఖ జిల్లా మాత్రం ఆ పార్టీకి గౌరవం దక్కేలా రెండు ఎమ్మెల్యే, ఓ ఎంపీ సీటులో గెలిపించారు ఓటర్లు. ఇక ఓ రాజ్యసభ ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్సీలు కూడా వైసీపీ తరఫున ఉన్నారు. అంటే రాష్ట్రంలో మరే జిల్లాలోనూ లేనంత సంఖ్యలో ఆరుగురు ప్రజాప్రతినిధులు ఉమ్మడి విశాఖ నుంచి వైసీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కానీ, వీరెవరూ ఎన్నికల ఫలితాల తర్వాత కనిపించలేదు. విశాఖ, అనకాపల్లిలో నిర్మించిన వైసీపీ జిల్లా కార్యాలయాలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసినా ఏ ఒక్కరూ స్పందించలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తప్ప, మిగిలిన నేతలు అంతా పార్టీ గప్‌చుప్ అన్నట్లే వ్యవహరిస్తున్నారు.జిల్లాలో వైసీపీకి బలమైన నేతలు ఉన్నారని ఇన్నాళ్లు క్యాడర్ మురిసిపోయేవారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ గతంలో దూకుడుగా వ్యవహరించి? ఆయా నియోజకవర్గాల్లో సర్వం తామే అన్నట్లు చక్రం తిప్పేవారు. ఐతే పార్టీ ఓడిపోయాక వీరెవరూ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌తోపాటు జిల్లా పరిషత్‌లోనూ వైసీపీయే అధికారంలో ఉంది. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత ఈ పదవుల్లో ఉన్న నేతలు సైతం పార్టీపరమైన పనులకు దూరంగానే ఉంటున్నారు.ఇలా మొత్తం ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ ముఖ్య నేతలు పత్తాలేకుండా పోవడంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన నేతల కోసం తామెంతో త్యాగాలు చేసి.. క్షేత్రస్థాయిలో పోరాడితే.. ఇప్పుడెవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఇదే అదునుగా అధికార పక్షం టార్గెట్ చేస్తుండటంతో చాలా మంది దిగువ స్థాయి నేతలు బటయకు రావడానికి కూడా భయపడుతున్నారు. కష్టకాలంలో అండదండగా నిలవాల్సిన నేతలే తప్పించుకు తిరిగితే తమ పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. మొత్తానికి నేతల అజ్ఞాత వాసంతో విశాఖ వైసీపీ విలవిల్లాడిపోతోంది.

## టీటీడీ సేవల్లో పారదర్శకత

**తిరుమల :** శ్రీవారి దర్శనంతో పాటు వసతి సేవల్లో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు టీటీడీ సిద్ధమైంది. దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది.భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్ సేవలు)



మరియు ఆన్‌లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ గుర్తించింది. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్ లో (రూ.300/– ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి) మరియు ఆఫ్‌లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర సేవల బుకింగ్‌లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తేలింది.ఈ ఏడాది తిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, 124 బుకింగ్స్ సంబంధించి 12కు పైగా గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించి 807 వసతి బుకింగ్‌లు, ఒకే ఇమెయిల్ ఐడిని ఉపయోగించి 926 వసతి బుకింగ్‌లు చేసినట్లు తేలిందిఒకే మొబైల్ నంబర్‌ని ఉపయోగించి ఒక సంవత్సరంలో 1,279 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే మెయిల్ ఐడిని ఉపయోగించి ఒక సంవత్సరంలో 48 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే ఐడి ప్రూఫ్‌ని ఉపయోగించి 14 ఎస్ ఎస్ డి సర్వ సర్వదర్శనం టోకెన్‌లు పొందినట్లు టీటీడీ విచారణలో గుర్తించారు.విచారణలో కీలక అంశాలు వెలుగు చూడటంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందిస్తున్న సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు సిద్ధమైంది. ఈ సేవలను మరింత మెరుగుపరిచి ఆఫ్‌లైన్‌లో మరియు ఆన్‌లైన్‌లో టికెట్లు పొందే దళారులు మరియు మధ్యవర్తులపై చర్యలు చేపట్టింది.ఇందులో బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్‌లు, మెయిల్‌లు మరియు ఐడి ప్రూఫ్‌లను టీటీడీ రద్దు చేసింది. ఫేక్ మొబైల్ నెంబర్లు, మెయిల్ ఐడిలు, ఐడి ప్రూఫ్ లు ఉపయోగించి ఇప్పటికే బుక్ చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతించబడవు. బుకింగ్ రద్దు అయినట్లు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు తెలియజేయబడుతుంది.నిజమైన యాత్రికులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టీటీడీ కార్యాచరణ రూపొందిస్తుంది. దళారులు ఫేక్ మొబైల్, మెయిల్, ఐడి ప్రూఫ్‌లను ఉపయోగించి చేసిన బుకింగ్‌లపై కఠినమైన ఆంక్షలు విధించారు. సరైన ధృవీకరణ కోసం ఆధార్ సేవలను ఉపయోగించేలా కూడా ప్రయత్నాలు చేపడుతున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 16.07.24 మంగళవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నేను, నా కుమారుడు భూ కబ్జాలు చేసినట్లు నిరూపించాలి

జిల్లా అధ్యక్ష పదవి చెవిరెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నా
జిల్లాలో నాయకులకు మాత్రమే ఇవ్వాలి
విగ్రహాలు కూల్చడం మంచి పద్ధతి కాదు
మా కార్యకర్తల పై దాడులు చేశారు
అధికార పార్టీ వాళ్లు నన్ను రెచ్చగొట్టారు
మళ్ళీ రాజకీయాల్లో ఉంటా
ఎమ్మెల్యేగా పోటీ చేస్తా
మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 15)

నేను నా కుమారుడు భూ కబ్జాలు చేసినట్లు నిరూపిం చాలని మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు సవాలు విసిరారు. నేను, నా కుమా రుడిపై ఆరోపణలు రావడానికి గల వ్యక్తులు ఈ రోజు మీ పార్టీలో ఉన్నారని విమర్శిం చారు. భూకబ్జాల పై విచారిం చాలని, మా పై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని బాలినేని నివాసంలో సోమవారం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయని నేను ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎవరిని ఇబ్బంది పెట్టలేదన్నారు. నాకు చివరి ఎన్నికలు అని, ఎన్నికలు ముందే చెప్పాను. కానీ ఓటమి అనంతరం మా కార్యకర్తలపై టీడీపి వాళ్లు దాడులు చేశారు..దాడుల చేయటం మంచి పద్ధతి కాదు. మా కార్యకర్తల పై దాడులు చేసి అధికార పార్టీ వాళ్లు నన్ను రెచ్చగొట్టారు. మళ్ళీ రాజకీయాలలో ఉంటా ఒంగోలు నుంచే పోటీ చేస్తానన్నారు. దమ్ముంటే నా పై దాడులు చేయాలన్నారు. మా వియ్యంకుడు విల్లాలో అక్రమాలు జరిగాయని అంటున్నారు. అక్రమాలు నిరూపించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి , విగ్రహాలు కూలుస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, దివంగత నేతలు వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఎన్టీ రామారావు మహానుభావులని , వారు ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారు కాబట్టే ప్రజలు వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చలేదని, ప్రతిపక్షాల శిలాఫలకాలు కూడా కూల్చలేదని, ఈరోజు శిలాఫలకాలు కూడా కులుస్తున్నారని విమర్శించారు. (తరువాయి 4లో...)

## కౌంటింగ్ పూర్తికాకుండానే....
# కుటుంబంతో సహా పారిపోయింది నీవే

- కబ్జా చేసిన భూముల పై ఎంక్వయిరీ వేయిస్తాం
- శ్రీకరి విల్లాస్ లో అవినీతి జరిగింది
- ఐదు సార్లు అధికారం ఇస్తే కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేని వ్యక్తివి నువ్వు
- గంజాయి బ్యాచ్ ఎక్కడున్నా వదిలేది లేదు
- ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన సీటు అడిగింది నీవు కాదా
- ఒంగోలులోనే ఉండి మా పాలనలో అవినీతి జరిగితే నిలదీయి
- ఒంగోలు మున్సిపల్ కార్యాలయం నుండి మీ ఇంటి నౌకర్లకు, గంజాయి బ్యాచ్‌కి జీతం ఇప్పించింది నీవు కాదా
- పేకాట తప్ప పాలన చేతకాని వ్యక్తివి నీవు
- బాలినేని పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఫైర్

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 15)

నీవు,నీ కొడుకు చేసే అవినీతిని భరించలేక ఒంగోలు ప్రజలు ఓడించి, పూర్తిస్థాయి లో విశ్రాంతి ఇచ్చారని, హాయిగా విశ్రాంతి తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి హితవు పలికారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఓట్ల కౌంటింగ్ రోజున మధ్యలోనే లేచి కుటుంబంతో సహా హైదరాబాద్ పారిపోయిన బాలినేని ఇప్పుడు వచ్చి పూర్తిగా నిర్వీర్యం అయిపోతున్నావు పార్టీని కాపాడే వ్యక్తిల అవాకులు చవాక్కులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనే ప్రశ్నలు వేసుకుంటూ, ఆయనే సమాధానం చెప్పుకుంటూ మానసికంగా, ఆరోగ్య సమస్యతో బాలినేని ఉన్నారని, ఆయన సరైన హాస్పిటల్ లో చికిత్స చేయించుకోవాలని అన్నారు. ఒంగోలు ప్రజలు బాలినేనిని, అతని కొడుకు ఆగడాలని భరించలేకే గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో తనను ప్రజలు గెలిపించారు గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.ఒంగోలులో ఎన్నికల ముందు అరాచకాలు సృష్టించింది మీరు కాదా అన్నారు. తాము ప్రమాణ స్వీకారం చేసి కనీసం నెలరోజులు కూడా కాలేదని,ఈలోపే ఒంగోలులోని (తరువాయి 4లో...)



# రొట్టెల పండుగకు 95 శాతం పనులు పూర్తి

భక్తుల సౌకర్యార్థం అన్నీ వసతులు కల్పన
కుల, మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేదే రొట్టెలపండుగ
నెల్లూరు కలెక్టరేట్‌లో రొట్టెలపండుగ నిర్వహణపై మంత్రి నారాయణ సమీక్ష
వసతుల కల్పనపై అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చ
టీడీపీ ప్రభుత్వహయాంలోనే బారాషహీద్ దర్గా అభివృద్ధి
రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)

నెల్లూరు కలెక్టరేట్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రొట్టెలపండుగ నిర్వహణపై కలెక్టర్ ఆనంద్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఈ నెల 17వ తేదీ నుంచి వారం రోజుల పాటు నిర్వహించే రొట్టెలపండుగ ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణలో రొట్టెలపండుగను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిండుకున్న నెల్లూరులోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ గురించి ప్రపంచ వ్యాప్తంగా అందరికి సుపరిచితమేనన్నారు. (తరువాయి 4లో...)

# నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు

ప్రతి మండలం నుంచి లక్ష మామూళ్లు వసూలు
ఇవ్వకుంటే సస్పెండ్ లేదా ఉద్యోగం నుంచి తొలగింపు
బెదిరింపులకు దిగుతున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థలో
ప్రస్తుత ప్రాజెక్ట్ డైరెక్టర్ బి అర్జున్‌రావు
అర్జున్‌రావు తీరును నిరసిస్తూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా
ఉన్నతాధికారులు విచారించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

ప్రకాశం జిల్లాలో, జిల్లా నీటి యాజమాన్య సంస్థ నందు ప్రస్తుతం ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. అర్జున్ రావు నియమితులైన (మార్చి, 2024 ) తొలి రోజు నుంచి జిల్లాలోని అందరూ ఉద్యోగులును నోటికి 'ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, జిల్లా , మండల స్థాయి సిబ్బంది మానోభావాలను, పనిపట్ల అంకిత భావాన్ని కించపరచడం, పని విషయంలో తనకు అవగాహన లేక సిబ్బంది కి ఏమి చేతకాదు అని హేళనగా మాట్లాడటం, క్రింది సిబ్బంది దగ్గర మండల స్థాయి అధికారులను కించ పరుస్తూ అసహనం కి గురి చేస్తూ వేధిస్తున్నారని జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 18 ఏళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులు (తరువాయి 4లో...)

# గురుకుల పాఠశాలలో వంద మంది విద్యార్థులకు అస్వస్థత

విచారం వ్యక్తం చేసిన
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 15)

తిరుపతి జిల్లా నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. దాదాపు 100 మంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు రోజుల కిందట వండిన ఆహార పదార్థాలను ఆదివారం మధ్యాహ్నం భోజనంలో వండించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని తోటి విద్యార్థులు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను గురుకుల సిబ్బంది హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు (తరువాయి 4లో...)



# ది ప్రెస్ క్లబ్ యర్రగొండపాలెం అధ్యక్షుడిగా కోటయ్య

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 15)

ప్రెస్ క్లబ్ యర్రగొండపాలెంగా గతంలో ఉన్న ప్రెస్ క్లబ్‌ను రద్దుచేసి నూతన ప్రెస్ క్లబ్ ను "ది ప్రెస్ క్లబ్" యర్రగొండపాలెంగా మార్చి నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ నంద్యాల పార్థసారథి అధ్యక్షత వహించారు. "ది ప్రెస్ క్లబ్" గౌరవాధ్యక్షులుగా నంద్యాల పార్థసారథి, అధ్యక్షులుగా షణ్ముఖ వెలుగు దిన పత్రిక యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి కాకర్ల కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్, కే కృపాదానం, ప్రధాన కార్యదర్శిగా షేక్ రియాజ్, సహాయ కార్యదర్శులుగా చేకూరి చంద్రశేఖర్, మల్లెల బొర్రారెడ్డి, కే లాలు సాహెబ్, కోశాధికారిగా పొట్టి రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా బూదోట నాసర్, వి సుభాష్, సిద్ధేల్ల నాసరయ్య, వి చందులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా సయ్యద్ సాబీర్ హుస్సేన్, ఏడుకొండలును ఎన్నుకున్నారు. మీడియా ఇంచార్జ్‌గా ఉప్పలపాటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని కమిటీ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# నేను, నా కుమారుడు భూ కబ్జాలు చేసినట్లు నిరూపించాలి







**చేవిరెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నా...**

జిల్లా అధ్యక్ష పదవి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇవ్వడాన్ని నేను వ్యతిరేకిస్తున్నానని, జిల్లాలో చాలామంది నాయకులు ఉన్నారని వారికీ ఇవ్వాలని అన్నారు. నా ఆస్తి పోయిన పర్వాలేదు నా కార్యకర్తల కోసం అండగా ఉంటానని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మేయర్ గంగాడా సుజాత, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు ,**నేను, నా కుమారుడు భూ కబ్జాలు చేసినట్లు నిరూపించాలి.** సింగరాజు మీనా వెంకట్రావు , గంట రామానాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు , డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు పార్టీ నాయకులు కార్యకర్తలు , కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

### కౌంటింగ్ పూర్తికాకుండానే....

# కుటుంబంతో సహా పారిపోయింది నీవే



అపార్ట్మెంట్లకు నోటీసులు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నానని ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. అక్రమాలు పాల్పడిన వారిని వదిలేది లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టిడిపి మహిళలను దగ్గరుండి కోట్టించేందుకు ప్రయత్నించింది నీవు కాదా, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టిడిపి నాయకుడు మోహన్, ఈశ్వర్, మహిళల నాయకురాలు ఆర్ల వెంకటరత్నం, పై దాడి చేయించి కొట్టించింది నీవు కాదా, రిమ్స్ హాస్పిటల్ పై 400 మంది కార్యకర్తలతో, గంజాయి గ్యాంగ్ తో దౌర్జన్యం చేయించింది నీవు కాదా, అన్నిటికీ వీడియోలతో సహా సాక్షాలు ఉన్నాయని ఎవర్ని వదిలి ప్రసక్తి లేదని హెచ్చరించారు. శ్రీకరి విల్లాస్ లో అవినీతి జరిగిన మాట వాస్తవమే అన్నాడు. త్వరలో ఎంక్వయిరీ జరుగుతుందన్నారు. అవినీతి బయటపడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. విల్లాస్ కు రోడ్డు ఫేస్ లో ఉన్న భూములకు సగం ధర ఇచ్చి దౌర్జన్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంది మీరు కాదా.కావాలంటే నేరుగా వారి చేత మీడియా సమావేశం కూడా ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఒంగోలు నగరంలో భూ కబ్జాలకు పాల్పడింది మీరు కాదా, ఇసుక నుండి, గ్రానైట్ నుండి, బార్ లు నుండి, వ్యాపారుల నుండి లంచాలు అడిగి తీసుకొని నీ కొడుకు కాదా అని ప్రశ్నించారు. ఒంగోలు ప్రజలకు తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చి ఐదు సార్లు గెలిచిన నువ్వు ఇప్పటివరకు ఎందుకు తాగునీరు అందించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చి కేవలం నెల రోజులైంది అని, త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఒంగోలులో గంజాయి బ్యాచ్ ని వదిలేది లేదన్నారు. అంతేకాకుండా సుబ్బారావు గుప్తా పై దాడి చేసి వీడియో తీసి పైశాచిక ఆనందం పొందిన వారిని ఎవరిని వదిలి ప్రసక్తే లేదన్నారు. బాలినేని ఒంగోలు వదిలి పారిపొమ్మని ఎవరు చెప్పలేదు అన్నారు. ఆయన ఒంగోలులోనే ఉండాలని, తాము తప్పు చేస్తే నిలదీయాలని హితము పలికారు. ఇసుక, రైస్, మద్యం అమ్ముకునే పాలన జగన్ ది అని, తమది ప్రజా పాలనని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన ఒంగోలు సీటును అడిగింది నీవు కాదా అని ప్రశ్నించారు. ఒంగోలు కార్పొరేషన్‌లో రెండు రోజుల్లో ఎంత మంది ఉంటారో తేలుతుంది అన్నారు. బాలినేని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ నువ్వు పార్టీలోకి రావాలని సిద్ధంగా ఉన్నా, పార్టీలో చేర్చుకునేందుకు మేము సిద్ధంగా లేవని బాలినేనిని హెచ్చరించారు.నీవు పార్టీలోకి రావాలంటే నీపై ఉన్న అవినీతి మరకలను చెరిపేసుకొని రావాలన్నారు. మా పార్టీ జిల్లా వ్యాప్తంగా పటిష్ఠంగా ఉందని, ముందు నీ పార్టీ సంగతి చూసుకోవాలని హితవు పలికారు. బాలినేని చేసిన అవినీతిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఒంగోలులో సిట్ వేయటం కాదు, ఎంతమందిని అరెస్టు చేశారో, ఎంతమందికి భూములు తిరిగి అప్పగించారో చెప్పాలన్నారు. రానున్న కాలంలో ఆయన అవినీతిని పూర్తిస్థాయిలో బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగరాజు రాంబాబు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు గునుకుల కిషోర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)**



జిల్లాలోని నాయుడుపేట, ఎల్‌ఏ సాగర్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహ్వారం తిని అస్వస్థకు గురైన 89 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఎనిమిది మంది విద్యార్థులను ఆరోగ్య పరిస్థితిని గూర్చి జనసేన నాయకుడు గునుకుల కిషోర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చినప్పుడు కంటే ఇప్పుడు వారి పరిస్థితి మెరుగుగా ఉందన్నారు. ముగ్గురు పిల్లలను జనరల్ వార్డ్ కి షిఫ్ట్ చేశారని, ఈ ఐదు మంది కూడా ఇప్పుడు పర్వాలేదని, 24 గంటలు గడిచిన తర్వాత వీరు ఆరోగ్య స్థితిని వెల్లడించగలమని డాక్టర్లు తెలిపారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లలు అనారోగ్యానికి కారణమైన వారిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారన్నారు. మరలా ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల తీసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో గురుకుల పాఠశాలలంతా కూడా పర్యవేక్షణ లోపంతో ఇబ్బంది పడుతున్నాయన్నారు. ప్రజా ప్రభుత్వ నాయకులందరూ కూడా వాటిని పరిశీలించి ఆహారం, వసతి, విద్యా సౌకర్యాలను మెరుగుపరచేందుకు ప్రయత్నించాలని కోరారు.

# ఘనంగా స్వర్గీయ చమన్ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 15)**

దూదేకుల ముద్దుబిడ్డ అనంతపురం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ చమన్ 68వ జయంతి వేడుకలను సోమవారం మార్కాపురంలోని ఏబీఎన్ కాంపౌండ్'లోని దూదేకుల మస్తానయ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ చమన్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్ర్యమం సందర్భంగా టి.యన్.టి.యు.సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య మాట్లాడుతూ స్వర్గీయ చమన్ పరిటాల రవి ముఖ్య అనుచరులుగా కొనసాగుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ దూదేకుల కులస్తుల అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలవడం జరిగిందన్నారు. స్వర్గీయ చమన్ ఆశయాలకు అనుగుణంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అడుగుజాడల్లో కొనసాగుతూ జిల్లాలో దూదేకుల కులస్తుల అభివృద్ధికి తన శాయ శక్తుల పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ నూరు భాషా సంఘం కార్యదర్శి దూదేకుల గురవయ్య, నూర్ భాషా సంఘం మార్కాపురం పట్టణ అధ్యక్షులు దూదేకుల బాబు సాహెబ్, మండల అధ్యక్షులు దూదేకుల చిన్న కాసిం, దూదేకుల బికారి, బియ్యం కాసిం, దూదేకుల పెద్ద హుస్సేన్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 15)**

నాయుడుపేట డాఆర్ బి ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఇవాళ ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వెంటనే నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం గురుకుల విద్యార్థులకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హుటాహుటిన నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకుని గురుకుల విద్యార్థులను పరామర్శించి, అక్కడ జరిగిన విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఇలా గురుకులంలోని హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణం వల్ల విద్యార్థుల జీవితాలు పాడుతాయని తెలిపారు అలాగే ఈ నిర్లక్ష్యానికి కారణం తెలుసుకుని కారుకులైన వారిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్జునరావు తీరును నిరసిస్తూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రగతి పేరిట సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి మండలం నుంచి నెలకు లక్ష రూపాయలు తనకు మామూళ్ళు ఇవ్వాలని హెచ్చరించడం, లేని పక్షం లో వారిని టార్గెట్ చేసి సమావేశాల నందు, టెలికాన్ఫరెన్స్‌లో సిబ్బందిని సస్పెండ్ లేదా ఉద్యోగం నుంచి తొలగించుతానని బయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాక ప్రతి మండలం వర్క్ విజిట్ పేరిట వెళ్ళడం లక్ష రూపాయలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఫీల్డ్ విజిట్‌లకు వచ్చే ముందు నేరుగా మండల స్థాయి సిబ్బందికి నేరుగా ఫోన్ లేదా వాట్సాప్ కాల్ ద్వారా పీడీ ఫోన్ చేసి, తన పర్సనల్ స్టాఫ్ ద్వారా ఫోన్ చెప్పించి డబ్బులు రెడీ చేసుకోమని ఆదేశాలు ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు సిబ్బందిని బయపెట్టి గత నాలుగు నెలల్లోనే రెండు కోట్ల రూపాయలు అక్రమ సంపాదనతో జిల్లాలోనే పేరు సంపాదించి అందరు జిల్లా అధికారుల నోళ్లలో నానుతూ పాపపు సొమ్మే ధ్యేయంగా బతుకుతున్నారన్నారు. అంతేగాక తన కోర్కెలకు, ఇంటి అవసరాలకు కావలసిన వస్తువులను ఫోన్ చేసి తెప్పించుకుంటున్నారు. లేని పక్షంలో మమ్ములను హీనంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారులు విచారించాలని జిల్లా ఉపాధి సిబ్బంది ముక్త కంఠంతో కోరారు. ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. అర్జున్ రావు నుండి జిల్లాను విముక్తి చేసి, ఉపాధి పథకాన్ని బతికించాలని కోరారు.

# రొట్టెల పండుగకు 95 శాతం పనులు పూర్తి

17వ తేదీ నుంచి సుమారు వారం రోజుల పాటు రొట్టెల పండుగ కనీవినీ ఎగురని రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ పండుగను దాదాపుగా 20 లక్షల మందికి పైబడి బారాషహీద్ దర్గా సందర్శనకు విచ్చేస్తారని చెప్పారు. కులమతాలకతీతంగా అందరు విచ్చేసి స్వర్ణాల చెరువులో కోరిన కోర్కెలు తీరేందుకు రొట్టెలు పట్టుకోవడం... తర్వాత సంవత్సరంలో వచ్చి కోరిన కోర్కె తీరిన అనంతరం మళ్లీ రొట్టెలు వదలడం గత 400 సంవత్సరాలకు పైబడి నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతుందన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతుందంటే అది వారి నమ్మకమని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. 2014 ఏడాదికి ముందు అధ్వానంగా ఉన్న స్థితిలో నుండి అప్పుడు మేయర్‌గా ఉన్న అబ్దుల్ అజీజ్ చొరవతో బారాషహీద్ దర్గాను ఎంతో డెవలప్‌మెంట్ చేసినట్లు చెప్పారు. దర్గాలో శాశ్వితంగా మరుగుదొడ్ల ఏర్పాట్లు, వసతుల కల్పన ఆ సమయంలోనే చేపట్టామన్నారు. దీంతో రొట్టెల పండుగ సమయంలో భక్తుల సంఖ్య అనూహ్యం పెరుగుతూ వస్తుందని నారాయణ తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ నిర్వహణపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. వచ్చే భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణ చర్యలు తీసుకుంటున్నామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అధికారుల పర్యవేక్షణ, దివ్యాంగుల సౌలభ్యంగా ఏర్పాట్లు, స్వచ్ఛంధసంస్థల వారు భోజనాలు ఏర్పాటు చేస్తే వారికి వసతుల కల్పన, తదితర అంశాలపై కలెక్టర్‌తో పాటు అన్నీ శాఖల అధికారులతో మాట్లాడినట్లు మంత్రి నారాయణ తెలియజేశారు. బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు సంబంధించి 95 శాతం మేర పనులన్నీ పూర్తయ్యాయని, మిగిలిన 5 శాతం కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రొట్టెలపండుగ నిర్వహణపై మంత్రి నారాయణ... అన్నీ శాఖల అధికారులతో సమీక్షించారని తెలిపారు. వచ్చే భక్తులకు అన్నీ వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకెళుతున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు సురక్షితంగా వచ్చి... క్షేమంగా ఇంటికి చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, అన్నీ శాఖల అధికారులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో వంద మంది విద్యార్థులకు అస్వస్థత



పరీక్షించి కలుషిత ఆహారం తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఇందులో 50 మంది పిల్లలు తీవ్ర, మరో 50 మంది స్వల్ప అనారోగ్యం పాలయ్యారు. కొంత మంది విద్యార్థులను మెరుగైన చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మున్సిపల్? కమిషనర్?, తహసీల్దార్, స్పందించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్, జిల్లా వైద్యాధికారి శ్రీహరిలతో వివరాలు తెలుసుకుని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు వివరించారు. విద్యార్థులు అస్వస్థతపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్?తో మాట్లాడి వివరాలనుఅడిగితెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఇవాళ నియోజకవర్గంలోని పర్యటనలు వాయిదా వేసుకొని హుటాహుటిన సోమవారం గూడూరుకు చేరుకున్నారు. నాయుడుపేటగురుకుల పాఠశాలలో అస్వస్థకు గురై గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి బాల వీరాంజనేయులు తిరుపతి జిల్లా కలెక్టర్, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ, గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, పాశం సునీల్ కుమార్‌లతో కలిసి విద్యార్థులను పరామర్శించారు. అక్కడి వైద్య అధికారులతో మాట్లాడి వైద్యం అందుతున్న వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వారికి అందుతున్న వైద్యసేవలు తెలియచేయాలని ఆదేశాలు జారీ చేశారు.





# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 15)**




ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎళ్ళవేళలా కృషి చేస్తానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక



మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేస్తవారిపేట మండల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. బేస్తవారిపేట మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అందుకు అధికారులు వారి పూర్తి సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓసూరారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 15)

గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్‌లో భాగంగా చంద్రబాబు ఇచ్చిన హామీ లన్నీ అమలు చేయా లని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దా ల నారాయణ యాదవ్ డిమాండ్ చేసారు. ఈ సం దర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు "తల్లికి వందనం " అని మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ. 15 వేలు లెక్కన ఇస్తామని చెప్పారన్నారు. తల్లికి వందనం అమలుపై ఇటీవల జీఓ:29 జారీ చేసిన ప్రభుత్వం, అందులో ప్రతి పిల్లాడికి అని కాకుండా, ప్రతి తల్లికి రూ.15 వేలు ఇస్తామంటూ ప్రకటించింది.దీన్ని ప్రస్తావిస్తూ.. అసలు పథకాన్ని ఎలా అమలు చేయాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలని వైయస్సార్‌సీపీ ఎన్నిసార్లు ప్రశ్నించినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. ఎవరూ నోరు మెదపడం లేదన్నారు. చీటికీ మాటికీ ట్వీట్లతో విరుచుకుపడే నారా లోకేష్ కానీ, ఎన్నికల ముందు ప్రచారంలో పథకం గురించి గొప్పగా చెప్పిన జనసేన అధినేత, ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ.. ఒక్కమాట మాట కూడా మాట్లాడడం లేదన్నారు. దీంతో పూర్తిగా అఫెన్స్‌లో పడిన ప్రభుత్వం.. ఎటూ సమాధానం చెప్పలేక, విద్యా శాఖ నుంచి ఒక నోట్ విడుదల చేసింది. తల్లికి వందనం పథకానికి సంబంధించి, కొత్త మార్గదర్శకాలతో ఆదేశాలు జారీ చేస్తామని, ఇప్పుడు పథకంలో ఆధార్ లింక్ కోసమే, ఈ జీఓ ఇచ్చామని అందులో చెప్పుకొచ్చారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే జిఓను మార్చుకుని చెప్పినమాట ప్రకారం ఎంతమంది విద్యార్థుల ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. జగన్‌పై అక్రమ కేసు పెట్టడం సిగ్గుచేటని దద్దాల వ్యాఖ్యానించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పు పట్టినా, అప్పటి ఎంపీ రఘురామ ఫిర్యాదులో వాస్తవం లేదని తేల్చి చెప్పినా, ఆ కేసు అప్పుడే కొట్టివేసినా.. మళ్లీ ఈ ప్రభుత్వం నిస్సిగ్గుగా, మూడేళ్ల తర్వాత సీనియర్ ఐపీఎస్‌లతో పాటు, జగన్‌పైనా, డాక్టర్‌పైనా కేసు నమోదు చేసింది. ఎవరి సంతోషం కోసమో.. ఎవరిని ఇబ్బంది పెట్టడం కోసమో.. అన్నట్లుగా మూడేళ్ల తర్వాత కేసు నమోదు చేశారు. కేవలం దురుద్దేశం, రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారు.పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చినా, మూడేళ్ల తర్వాత మళ్లీ రఘురామ ఫిర్యాదు చేస్తే, అందులో ప్రస్తావించిన వారందరిపైనా ఇప్పుడు కేసు నమోదు చేయడం ఎంత వరకు సబబు అన్నారు. అసలు ఈ కేసులో జగన్ ఎలా ముద్దాయి అవుతారు. ఇంతకన్నా తప్పుడు కేసు మరొకటి ఉండదని, పాలించే వ్యక్తి మారితే రాజ్యాధికారం కూడా మారుతుందా? ఆ వ్యక్తికి వంత పాడుతుందా?. అసలు చట్టం, న్యాయం, ప్రాథమిక సూత్రాలు ఏంటి? అన్నారు. గతంలో ఈ కేసులో గతంలో సుప్రీంకోర్టు ఏం చెప్పింది?. 77 రోజుల తర్వాత సాక్షులను విచారించడమే సరికాదని తేల్చి చెప్పింది. మరి అలాంటప్పుడు మూడేళ్ళ తర్వాత విచారిస్తే ఏం జరుగుతుంది? ఈ కేసులో మరో ట్విస్ట్ ఏమిటంటే.. రఘురామ ఫిర్యాదు మీద, న్యాయసలహా తీసుకున్నామని పోలీసులు చెబుతున్నారని, రఘురామ గత నెల 11న ఈ-మెయల్ ద్వారా గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేస్తే.. అంతకు ఒక రోజు ముందే.. అంటే జూన్ 10వ తేదీనే.. పోలీసులు లీగల్ ఒపీనియన్‌కు రాశారు. అంటే రఘురామ ఫిర్యాదు చేస్తారని పోలీసులు ముందుగానే కల గన్నారా?. ఫిర్యాదు రిపోర్టు రాక ముందే లీగల్ ఒపీనియన్‌కు ఎలా రాశారు? దీనికి సమాధానం చెప్పగలరా? అని ఇంచార్జి దద్దలా నారాయణ యాదవ్ ప్రశ్నించారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

పొదిలి డిపోలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో యాజమాన్యంతో పలు దఫాలుగా సమస్యలపై చర్చలు జరిగిన కూడా పరిష్కారం కానందున గత్యంతరం లేని పరిస్థితుల్లో నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ నెల 15వ తేదీ నుంచి రీజినల్ కమిటీ పిలుపు మేరకు పొదిలి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎస్‌కే జిలాని కండక్టర్ 511662, ఎస్ కే బాబావాలి డ్రైవర్ 626267 నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ బాధ్యులు టి.వెంకటేశ్వర్లు, ఏడీసీ, ఎం షరీఫ్ , పూలమాలలు వేసి ఈ దీక్ష శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా డ్రైవర్ , కండక్టర్స్, అత్యధికంగా మహిళా కండక్టర్స్ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే భాష కండక్టర్లు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి డిపోలో గత మూడేళ్లుగా డ్యూటీ చాట్లు ప్రతి ఉద్యోగికి ప్రతి నెల రెండు రోజులు సెలవులు ఉద్యోగులకి రావలసిన వార్షిక ఇంక్రిమెంట్లు, ఏఏఎస్ 6,12,18,24,30 ఇంక్రిమెంట్లు సకాలంలో కలపాలన్నారు. ఉద్యోగుల పట్ల, మహిళా కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న ఎస్ టి ఐ ధనమ్మని తక్షణమే బదిలీ చేసి కార్మికుల్లో నెలకొన్న అశాంతిని దూరం చేసి, బస్సులు డిస్పాచ్ చేయు కృష్ణను యూనియన్లకు అతీతంగా పని చేయాలన్నారు. డిపోలో రద్దు చేసిన ఎక్స్ప్రెస్ సర్వీసులు వెంటనే పునరుద్ధరించాలన్నారు. డిపోలో ఉద్యోగుల కొరత ఉన్నందున వేరే డిపోలలో పనిచేస్తున్న సందర్భంగా కనిగిరి డిపోలో పనిచేయుచున్న ఉద్యోగులను తమ మాతృ డిపోలలో పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఈ నిరాహార దీక్షలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు యాజమాన్యం త్వరితగతిన సమస్యలు పరిష్కరించి సానుకూల వాతావరణం కల్పించాలని కోరారు.

# ఆక్రమణలు తొలగించి నిరుపేదలకు న్యాయం చేయండి

## - నిరుపేదలకు ఇల్లు ఇవ్వండి - స్మశాన భూమి కేటాయించండి
## కలెక్టర్‌కు చేనేతపురి, దత్తక్షేత్రం కాలనీ వాసుల ఫిర్యాదు
## అవినీతి రెవెన్యూ అధికారుల పై చర్యలకు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 15)

చేనేతపురి కాలనీ, దత్తక్షేత్రం కాలనీ, జగనన్న కాలనీలలో జరిగిన భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై విచారణకు స్థానిక రెవెన్యూ, సచివాలయ సిబ్బందిని దూరంగా ఉంచి, సమగ్ర విచారణ జరిపి, యావత్తు ఖాళీ స్థలములు, రోడ్ మార్జిన్స్ గుర్తించి, ఆక్రమణలను తొలగించి సామాజిక అవసరాలకు కేటాయించమని, ఆక్రమణలకు, భూకబ్జాలకు పాల్పడిన వారిని, వారికి సహకరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయితీ చేనేతపురి, దత్తక్షేత్రం, జగనన్న కాలనీలలో నిరుపయోగంగా ఉన్న ఇంటి స్థలాలు మరియు గృహాలను సర్వే చేసి చట్టబద్ధంగా లేనివారికి నోటీసులు జారీ చేసి, సదరు ఇంటి స్థలాలు, గృహములను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులైన వారికి కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. కాలనీల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఈరోజుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అవినీతి రెవెన్యూ అధికారుల కారణంగా స్థానికులు కొందరు ఇండ్ల స్థలాలను, గృహాలను కొనుగోలు చేయడం అమ్ముకోవడం చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు సొంతంగా ప్లాట్స్‌లో తాత్కాలిక బేస్ మెంట్స్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. రెండు వేలమంది నివాస యోగ్యమైన ఈ మూడు కాలనీలకు స్మశానం లేదని, వెంటనే భూమి కేటాయించాలని కలెక్టర్‌ను కాలనీ వాసులు



కోరగా, స్పందించిన కలెక్టర్ చీరాల ఆర్ డి ఓ తో చరవణిలో మాట్లాడి, తక్షణమే అవినీతి అధికారులపై రిపోర్ట్ చేసి చర్యలు తీసుకోవాలని, కాలనీల్లో ఉన్న ఆక్రమణలను తొలగించి, అనర్హులకు నోటీసులు జారీచేసి, స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు గృహాలు, నివేశనా స్థలాలు ఇవ్వాలని ఆదేశించగా, అందుకోసం కాలనీల్లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసి మొత్తం లబ్దిదారులను ఫీల్డ్‌లో తనికీలు నిర్వహించి తగిన చర్యలు చేపడతామని ఆర్ డి ఓ తెలిపారు. కాలనీ వాసులు తెలిపారు. కలెక్టర్, ఆర్డీవోలను కలిసిన వారిలో అనుభం వెంకటేశ్వర్లు, మచ్చా శేఖర్, ధనుంజయ్‌లు ఉన్నారు.

# 17న ఒంగోలులో జరిగే రేషన్ డీలర్ల సమావేశాన్ని జయప్రదం చేయాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

ఈ నెల 17వ తేదీ బుధవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో జరిగే రేషన్ డీలర్ల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల డీలర్ల సంఘం తీర్మానించింది. సోమవారం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు షేక్ గౌస్ బాషా షాపు నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షులు మాధవరావు ఆదేశాల మేరకు ఒంగోలులో డీలర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. సమావేశాన్ని జయప్రదం చేసే విధంగా జిల్లాలోని డీలర్లు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రేషన్ డీలర్లు విధిగా ఒంగోలులో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె రాజమోహన్‌రెడ్డి, అక్కచెరువు డీలర్ పి ప్రసాద్, నాగేశ్వరరావు, మద్దిపూడి డీలర్ కాకర్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 13 మంది హిజ్రాలకు గుర్తింపు కార్డులు

## వయోవృద్ధునికి శ్రవణ యంత్రం పంపిణీ చేసిన కలెక్టర్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 15)

జిల్లాలోని పలువురు హిజ్రాలకు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సరియా గుర్తింపు కార్డులు అందజేశారు. మద్దిపూడి మండలం రేగళ్లగడ్డ గ్రామానికి చెందిన వయోవృద్ధుడు లక్ష్మీనరసింహకు శ్రవణ యంత్రం అందజేశారు. ఒంగోలు పట్టణానికి చెందిన గోపనబోయిన మానస, హాప్సిక, గంగోత్రిబొప్పన మైత్రికే ఆరాధ్య, భార్గవి, లల్లి, అమూల్య, రమ్య రెడ్డి సునీత,అక్షయ, మానస అనే 13 మంది హిజ్రాలు ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరి అర్హతలు పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ దరఖాస్తుదారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చనతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ఆదుకోవాలి

## రైతు సంఘం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 15)

మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మన్నె సాంబశివరావు, బాణాల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ఖరీఫ్‌లో విస్తారంగా రైతులు మిర్చి పంట పండించి, గుంటూరు మిర్చి యార్డులో గిట్టుబాటు ధర లేకపోవడంతో చాలామంది రైతులు గుంటూరులోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచారన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా తగ్గిపోవడం వలన రైతులకు నష్టం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మిర్చి ఎగుమతులను పెంచి, ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వ్యాపార వర్గాలతో, అధికారులతో మాట్లాడి మిర్చికి గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. రేట్లు తక్కువగా ఉండడంతో ఈ సీజన్లో రైతులు మిర్చి పంట వేసేందుకు భయపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, రైతులు లక్ష్మయ్య, బాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామచర్ల జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 15)

మండల కేంద్రంలో మద్రిపూడిలో సోమవారం స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్రిపూడి బస్టాండ్ సెంటర్‌లోని స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు మండల టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు చేరెడ్డి నరసారెడ్డి, బీసీ నాయకులు కొనిదెన మోహన్ రావు, చిలంకూర్ శ్రీను, అంకేపల్లి రమణారెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజేష్, గురిజాల రాజు, గురిజాల కాటయ్య, రమణయ్య, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే విజయ శ్రీ

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్, వార్డన్ సస్పెండ్





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 15)

నాయుడుపేట డాఆర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఇవాళ ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం గురుకుల విద్యార్థులకు తరలించారు. ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే విజయ్ శ్రీ వెంటనే హుటాహుటిన నాయుడుపేటలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకుని గురుకుల విద్యార్థులను పరామర్శించారు. అక్కడ జరిగిన విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. నాయుడుపేట గురుకుల విద్యార్థుల ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ దాదా పీర్, వార్డెన్ విజయభాస్కర్‌ను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సస్పెండ్ చేశారు. ఇలా గురుకులంలోని హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఎవరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన అధికారులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతిరావు సోమవారం పర్యవేక్షించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు ఖుద్దూస్ ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్ జంగం కొండయ్య, టిడిపి నాయకులు భాష, పాశం సుబ్బయ్య దగ్గరుండి పారిశుద్ధ్య పనులను చేయించారు. ప్రజలకు ఏ విధమైన సమస్య వచ్చినా తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని టీడీపీ నాయకులు తెలిపారు.

# దామచర్ల ఆంజనేయులు ఆశయాలను కొనసాగిస్తా

## జయంతి వేడుకల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

తెలుగుదేశం పార్టీకి నమ్మిన కుటుంబంగా ఉంటూ మచ్చ లేకుండా రెండుసార్లు మంత్రిగా పనిచేసి అనేక మందికి తోడ్పాటుతో పాటు ముందుచూపుతో పనిచేసిన వ్యక్తి కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు అని, ఆయన మనవడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. దామచర్ల ఆంజనేయులు 95వ జయంతి వేడుకలు సందర్భంగా నగరంలోని బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద గల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి ఆయన చిత్రపటాలకు పూలమాల చేసి ఘనంగా నివాళు లర్పించారు. దామచర్ల జనార్ధన్ మీడియాతో మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గానికి ఎప్పటినుంచో ఉంటూ రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి దామచర్ల ఆంజనేయులు అన్నారు. ఆయన ఆశయం తోటి ఆయన బాట లో తాను కూడా ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవకు అభివృద్ధికి పనిచేస్తున్నానని, అలాగే ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఒంగోలు నియోజక వర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కార్యకర్తలతో పాటుగా నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి ,సింగరాజు రాంబాబు, బండారు మదన్, గోగినేని రామారావు, బాపూజీ కాంప్లెక్స్ ప్రెసిడెంట్ చెంచయ్య, రావూరి సురేష్ బాబు, పెద్దిశెట్టి చంద్ర, తాత ప్రసాద్, బిజెపి నాయకులు రాయపాటి అజయ్, బొద్దులూరి ఆంజనేయులు, పెద్ది శెట్టి వరలక్ష్మి, నిడమనూరి పావని, గోపు వీరాంజనేయులు, బెజవాడ మురళీకృష్ణ, ఎద్దు శశికాంత్ భూషణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.



## అరాచక శక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయి

### వీరి ఆగడాలు సాగనీయ్యం

### టీడీపీ సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి..





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)**

నెల్లూరు రూరల్‌లోని కోడూరుపాడు గ్రామ సమీపంలోని ఏటి పోరంబోకు భూముల్లో స్థలాలు ఇస్తుంటే కొందరు ఓర్వలేని అరాచక శక్తులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం వినతి పత్రం అందజేశారు. వైసీపీ నేతలు ఆనం విజయ్ కుమార్ రెడ్డి, కోడూరుపాడు గ్రామంలో ఉన్న ఓ నేత కలిసి ఈ భూములపై కన్నేసి రకరకాల కుయుక్తులకు పాల్పడుతున్నారన్నారు. 2008లో ఏటి పోరంబోకు భూముల్లో 2400 మందికి పట్టాలు ఇచ్చారని, వాటిలో 600 మందికి స్థలాలు చూపించామన్నారు . మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు చూపించాల్సి ఉందని ఆనం విజయ్ కుమార్ రెడ్డి మద్దతుతో ఓ వ్యక్తి ఈ భూమిలో కొంత భాగం తనదంటూ దొంగ పట్టా సృష్టించి గతంలో కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అన్ని విషయాలు అప్పటి కలెక్టర్‌ల దృష్టికి తీసుకు వచ్చామని వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. పేదలకు పట్టాలు పంపిణీ చేసే సమయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీకి దూరం జరిగిన తర్వాత ఆ భూముల్లో నాటిన రాళ్లను అప్పటి అధికార పార్టీ నేతలు తొలగించారన్నారు. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో పాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి అప్పుడు తీసుకుని వెళ్తే ఆయన సానుకూలంగా స్పందించి, టిడిపి అధికారంలోకి రాగానే పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం పేదలకు భూములను పంచేందుకు రాళ్లు నాటుతుంటే ఆనం విజయ్ కుమార్ రెడ్డి తో పాటు కోడూరుపాడు గ్రామంలో ఉన్న ఒక వైసీపీ నాయకుడు దీనిని జీర్ణించుకోలేక అవాస్తవాలు ప్రచారం చేయిస్తున్నారన్నారు. వాస్తవాలను ప్రస్తుత కలెక్టర్‌కు తెలియజేసారు. అందుకే తాము కోడూరుపాడు గ్రామస్తులతో కలిసి మొత్తం విషయాన్ని జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు. వైసీపీ అరాచక నేతల ఆగడాలు కోడూరుపాడు గ్రామంలో సాగమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)**

పొదిలి నగర పంచాయతీలోని కాటూరివారిపాలెం, బిసి కాలనీల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నీటి ఎద్దడి లేకుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి నీళ్ల ట్యాంకర్‌ను తెలుగుదేశం నాయకులు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి నీటి ట్యాంకర్ ప్రారంభించారు. కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పొదిలి నగర పంచా యతీలో ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నన్ను సంప్రది ంచవచ్చునని ప్రధానంగా నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ భూపాల్‌రెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, శివాలయం కమిటీ మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాకినేని వెంకట రమణయ్య, తానికొండ వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, యాసీన్, బూత్ కన్వీనర్‌లు ఉప్పు బాబు, కాటూరి హనుమంతరావు, పి శ్రీను, దంతులూరి వెంకట్రావు, చెన్నారెడ్డి వెంకటేష్, చాగంటి వెంకట్రావు, కాటూరి వెంకట్రావు, గుణిశెట్టి రాజశేఖర్, రావిపాటి అశోక్, చాగంటి రాజశేఖర్, బూత్ కన్వీనర్ జంగం కొండయ్య, టిడిపి భాష, పాశం సుబ్బయ్య, జనసేన నాయకులు జి నరేంద్ర, ఏ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)**

బిట్స్ కాలేజీ అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ ఏకైక కుమార్తె సాహితీ రాయల్ పుట్టినరోజును పురస్కరించుకొని భవిత (మానసిక వికలాంగుల పాఠశాల) విద్యార్థులకు సోమవారం బెల్లంకొండ విజయలక్ష్మి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి శ్రీనివాసరెడ్డి, భవిత స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఎంఎస్‌వీకే సంయుక్త అధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, యోగ యొక్క ప్రాముఖ్యత, మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.రవితేజ యాదవ్ జిల్లా నైపుణ్యభివృద్ది సంస్థ అధికారి (ప్రకాశం జిల్లా) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ యాదవ్ మాట్లాడుతూ నైపుణ్యం యొక్క ప్రాముక్యతను, కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు నైపుణ్యాన్ని పెంపొందించుటకు ఏఏ కార్యక్రమలు నిర్వహిస్తున్నారో వాటి ప్రాముఖ్యత గురించి తెలిపారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని మహిళా ప్రాంగణం విద్యార్దులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మహిళా ప్రాంగణం డి అంజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా ప్రాంగణం అకౌంటెంట్ శాంత కుమారి, కంప్యూటర్ ఆపరేటర్ రాధిక, జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బాషా, టైలరింగ్ ట్రైనర్ అంజనీ, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బాషా, స్కిల్ హబ్‌లో శిక్షణ పొందుతున్న 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్ విరాళం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్ తరఫున అన్నా క్యాంటీన్ నిర్వహణకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కి రూ.1 లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా తాత ప్రసాద్ మాట్లాడుతూ ఇలా మేము ఇవ్వడం వల్ల ఇంకా ఎక్కువ మందికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, ఇలా సాయం చేయడం వల్ల ఇంకా ఎక్కువ మంది పేదవాళ్లకు అన్న క్యాంటీన్ ద్వారా సహాయం చేయగలుగుతామని తెలిపారు. అనంతరం దామచర్ల ఆంజనేయులకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాతా ప్రసాద్, సెక్రటరీ పేర్ల రమేష్, ట్రీజరర్ బి. శంకర్, స్పీకర్ జి.చెంచు రామరావు, జి.రామ కృష్ణ, ఐ రాజ్ కుమార్, పుట్లూరి సురేష్, సీహెచ్ యస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణతో ఎస్పీ భేటీ

### మంత్రి పొంగూరు నారాయణను

### మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ కృష్ణకాంత్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణన్ని ఎస్పీ కలిసి పూలమొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతి భద్రతపై మంత్రి నారాయణతో ఎస్పీ చర్చించారు.

షణ్ముఖ
# వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



## తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎల్ సుబ్బారాయుడు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 15)
తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బరాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో శాంతిభద్రతలు, గంజాయి,డ్రగ్స్, మొదలగు అన్ని విషయాలపై ఖచ్చితమైన నిఘా ఉంటుందని, ప్రజలు విద్యార్థులు, ప్రయాణికులు, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క సంఘటన జరిగినా వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తెలియజేయాలని ఆయన తెలిపారు.

## వర్షపు నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 15)
మాచర్ల నియోజకవర్గ మాచర్ల పట్టణంలోని సోమవారం ఉదయం వర్షం దంచి కొట్టింది. ఈ నేపథ్యంలో వర్షానికి పలు వార్డులలో నీరు ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయింది. దీంతో మున్సిపల్ కమిషనర్, వెంకట దాసు, ఆయా ప్రాంతాలను పరిశీలించి, వర్షం నీరు తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇకపై దోపిడీ కుదరదు

**ప్రతి పని పారదర్శకంగా జరగాల్సిందే**

**జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై**

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్ష**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)
ఇక పై దోపిడీ కుదరదని, ప్రతి పని పారదర్శకంగా జరగాల్సిందేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం వెంకటాచలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత మండలాల వారీగా ఉపాధి పనులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.49.51 కోట్లతో పనులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికి రూ.8.13 కోట్ల విలువైన పనులు చేసినట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. మిగిలిన సుమారు రూ.41.5 కోట్లతో రైతులు, రైతు కూలీలకు. ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు. పనులపై పర్యవేక్షణ ఉండాలని నాయకులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు ఇంకా బిల్లులు చెల్లించకపోవడంపై అధికారులను ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల అభివృద్ధి పేరిట చేసిన అక్రమాలను సమావేశం దృష్టికి తేవడంతో పాటు విజిలెన్స్ విచారణకు పలు గ్రామాల నాయకులు డిమాండ్ చేయడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. మొన్నటి వరకు పనులు చేయకుండానే బిల్లులు చేసుకోవడంతో పాటు, ఐదేళ్లుగా సామాజిక తనిఖీలు నిర్వహించకుండానే చేసినట్లు రికార్డుల్లో నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పై ప్రతి పని పాదరర్శకంగా, నాణ్యతతో జరగాల్సిందేనని స్పష్టం చేశారు. వ్యవసాయ పనులకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసేలా చూడాలని నాయకులు ఎమ్మెల్యేను కోరారు. అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు.

# వేతనాలు బకాయిల వెంటనే చెల్లించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
ఏపీఎస్ఆర్టీసీ డిపో గ్యారేజ్ దగ్గర కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ కాంట్రాక్టు అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసీరామ్ పాల్గొని మాట్లాడారు. ఒంగోలు డిపోలో 18 మాసాల వేతనాలు బకాయిల వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు డిపోలో విచారణ కేంద్రం, గ్యారేజ్ వర్కర్స్‌కు ఆరు మాసాల నుంచి 18 మాసాల వరకు బకాయిలు చెల్లించాలన్నారు. సర్క్యులర్ నెంబర్ 41/2007 సర్క్యులర్‌ను అద్దె బస్సు డ్రైవర్ కు అమలు చేయాలన్నారు. ఆర్టీసీ టెండర్‌లో పేర్కొన్న విధంగా డ్రైవర్లకు వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ వారాంతపు సెలవులు , లేబర్ చట్టాలు , అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు ప్రతి ఆరు మాసాలకు ఆర్టీసీ యాజమాన్యం ఇస్తున్న నోటిఫికేషన్ సర్క్యులర్ను నోటీసు బోర్డు ద్వారా కార్మికులకు తెలియజేయాలన్నారు. లేబర్ చట్టాలు వేతనాలు అమలు చేయాలన్నారు. అమలు చేయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. అద్దె బస్సు డ్రైవర్లకు కాంట్రాక్ట్ డ్రైవర్లకు అప్పీలు సౌకర్యం కల్పించాలి. ఎండి ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం ఇన్సూరెన్స్ వర్తింపజేయాలన్నారు. ప్రతినెలా 10వ తేదీలోపు బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించాలని, వర్కర్స్ ఏటీఎం కార్డులు పాస్బుక్కులు వర్కర్స్ దగ్గరే ఉంచాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ రికవరీ అయిన అమౌంట్ ప్రతి సంవత్సరం తెలియపరచాలన్నారు. ఈఎస్ఐ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ డిమాండ్స్ పై ఒంగోలు ఆర్టీసీ డిపోలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రకాశం జిల్లా కలెక్టర్కు ఏపీఎస్ఆర్టీసీకి రీజినల్ మేనేజర్‌కు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సంబంధిత సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బివి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

**పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలు ఉపయోగించుకోవాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 15)
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-2 ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు ,ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? లేదా?అని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్సను పరిశీలించారు. వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. సదరు ఆరోగ్య కేంద్రం భవన యజమానికి ప్రభుత్వం అద్దె చెల్లించలేదని సుమారు వారం నుంచి నీటి ఇబ్బందితో బాధపడుతున్నట్లు వైద్యుల ద్వారా చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని, నూతన భవన నిర్మాణంకు ఒక్కొక్క కేంద్రమునకు 80 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించి నిర్మాణములు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క కేంద్రంలో ఏడు మంది ఉద్యోగులను నియమించి ఉన్నారు. వీరిలో అర్హత కలిగిన వైద్యులు, హెడ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ , ఇతర విభాగములకు సంబంధించిన 7 మంది ఉద్యోగులను నియమించుకొని ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అలాగే ఈ కేంద్రాల్లో చాలా రకాల రక్త పరీక్షలు కూడా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిర్వహిస్తున్నారని, కానీ ప్రజలు అర్హత గల వైద్యులు వద్దకు వెళ్లకుండా ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లి చాలా మొత్తంలో డబ్బులు వృథా చేసుకుంటున్నారని, ఈ యొక్క కేంద్రాల్లో వైద్యం పొందితే ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వైద్యం పేద ప్రజలకు అందుతుందని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై ఉన్న చిన్న చూపు మానుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకుని మెరుగైన సేవా, ఒక్క రూపాయి కూడా ఖర్చులేని సేవను ప్రజలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియర్షానంద, స్టాఫ్ నర్సులు మేరీ,దీపిక, స్థానిక నాయకులు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన బైక్‌లు రికవరీ

**రూ.2.38 లక్షల విలువ చేసే 5 బైకులు రికవరీ**

**మీడియా సమావేసంలో సిఐ, ఎస్ఐ వెల్లడి**






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)
చోరీకి పాల్పడిన బైకులను రికవరీ చేసినట్లు పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జున తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు, దర్శి డిఎస్పి పర్యవేక్షణలో, తన సూచనలతో పొదిలి పట్టణంలో ఈ మధ్యకాలంలో దొంగిలించబడిన బైకుల పై నమోదైన కేసుల గురించి ప్రత్యేక బృందాన్ని ఎస్ఐ జి కోటయ్య ఏర్పాటు చేశారు. ముద్దాయి కోసం వెతుకుతున్న క్రమంలో సోమవారం పొదిలి పట్టణానికి చెందిన సయ్యద్ ఖాదర్ భాష వద్ద నుంచి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద గల మూతబడిన విజేత స్కూల్ ముందు చిల్ల చెట్లలో ఉన్న ఐదు బైకులను, పొదిలి పట్టణానికి చెందిన నాలుగు, దర్శి పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఒక బైకును రికవరీ చేశారు. ఇందులో హెచ్ఎఫ్ డీలక్స్ 2 బైక్స్, హీరో ఫ్యాషన్ ప్రో 2 బైక్స్ , దర్శి పోలీస్ స్టేషన్‌కు చెందిన గ్లామర్ బైకును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. రికవరీ చేసిన ఐదు బైకుల విలువ సుమారు రెండు లక్షల 38వేల రూపాయలు ఉంటాయన్నారు. నేరస్తుడు చెడు వ్యసనాలకు బానిసై ఆర్థిక ఇబ్బందుల వలన జన సంచారం లేని ప్రాంతాల్లో పార్కు చేసి ఉన్న బైక్‌లను టార్గెట్ చేసి తన వద్ద ఉన్న నకిలీ తాళంతో స్టార్ట్ చేసి దొంగిలించేవాడన్నారు. కావున పొదిలి మండలంలోని ప్రజలందరూ తమ వాహనాలను జాగ్రత్తగా భద్రపరచుకుని హ్యాండిల్ లాక్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అదే విధంగా పాత బైకులకు లాక్ సిస్టంను ఎప్పటికప్పుడు చేంజ్ చేసుకోవాలని పొదిలి ఎస్ఐ జి కోటయ్య సూచించారు. కొత్తగా ఎవరైనా మండలంలో సంచరిస్తుంటే తమకు వెంటనే సమాచారం చేరవేయాలని ఆయన కోరారు.

## సిసిఆర్‌సి కార్డుల పై రైతులకు అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 15)
కౌలు రైతులను గుర్తించి వారికి సిసిఆర్‌సి కార్డ్స్ ఇచ్చే కార్యక్రమం పై సోమవారం కరేడులో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.మానస ప్రియదర్శిని, వీఆర్ఓ పి శిల్ప పాల్గొన్నారు.













# సమస్యలపై స్పందించండి ఎమ్మెల్యే ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 15)
అధికారులు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని సాయి నగర్, ఇందిరా కాలనీల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఉగ్ర దృష్టికి తీసుకెళ్ళారు. పట్టణంలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, చిన్నపాటి వర్షం వచ్చినా సిమెంటు రోడ్లు బురద రోడ్లుగా మారుతున్నాయన్నారు. ఫాగింగ్ చేయకపోవడంతో దోమల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. అంటువ్యాధులు కూడా ప్రబలే పరిస్థితులున్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇందిరా కాలనీలో లో ఓల్టేజి సమస్య ఉందని, గత పాలకులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదని పలువురు మహిళలు ఎమ్మెల్యే ఉగ్ర దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర ఇందిరా కాలనీ సమీపంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. లో ఓల్టేజి సమస్యను తీర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలోనూ, గడపగడపకు కార్యక్రమంలో గత ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తిరిగే వారని, ఎమ్మెల్యే ఉగ్ర మాత్రం పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమని ప్రజా హక్కుల వేదిక అధ్యక్షులు డి మల్లిఖార్జునరావు అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర వెంట మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అధికారులు ఉన్నారు.

# విశేష పుణ్యప్రదం సుందరకాండ పారాయణం!

**ప్రముఖ ఉపన్యాసకులు పరాంకుశం కేశవాచార్యులు**
**శ్రీగిరిలో ముగిసిన అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

రామాయణ కావ్యం జగత్ ప్రసిద్ధమైన రమ్యాతి రమ్యమైన మానవ జాతికి ఆదర్శవంతమైన కావ్య కథ అని డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులు వివరించారు. ఒంగోలులోని శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం ఏర్పాటైన అభయాంజనేయ స్వామి వారి 54వ ఆరాధనోత్సవాలలో కేశ వాచార్యులు పాల్గొని సుందరకాండ గురించి ఉపన్యసించారు. సుందర కాండ విశిష్టతను భక్తులకు వివరించారు. సుందర కాండ పారాయణ వల్ల జన్మ జన్మల శాపాలు నశించి పుణ్యం మోక్షం కలుగుతాయని తెలిపారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్



ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కేశవాచార్యులును ఘనంగా సత్కరించారు. మూడు రోజుల ఆంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. ఆలయ అర్చకులు వేద పండితులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి కృష్ణకాంత్

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జులై 15)**




సోమవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా నూతన ఎస్పీగా జి కృష్ణకాంత్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా కర్నూలు నుంచి నెల్లూరు జిల్లాకు ఎస్పీగా ఉత్తర్వులు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల గంజాయి నిర్మూలన విధానంలో భాగంగా జిల్లాలో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేపట్టామన్నారు. మహిళలపై జరిగే నేర నిర్మూలన, మహిళా సమస్యల పరిష్కారానికి అధికప్రాధాన్యం ఇస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి కార్యాచరణ రూపకల్పన చేపట్టామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమన్నారు. పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలు, మీడియా మిత్రుల స్నేహపూర్వక సహకారం ఎంతో అవసరమని, సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు. అనంతరం సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, ఎస్బీ, డీసీఆర్బీ పోలీసు కార్యాలయ సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు నూతన ఎస్పీని కలిసి పూల బొకేలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా వెంకటాచలం

**- విద్యార్థులకు అపార అవకాశాలు**
**- సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**
**- విద్యార్థులకు స్కూలు కిట్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**













**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)**

ఎడ్యుకేషనల్ హబ్‌గా వెంకటాచలం ఉందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. పెద్దాయన వెంకయ్య నాయుడు సహకారంతో వెంకటాచలం ఎడ్యుకేషనల్ హబ్‌గా వెలుగొందుతోందన్నారు. వెంకటాచలం మండలం యర్రగుంటలోని కమ్యూనిటీ హాలులో విద్యార్థులకు స్కూలు కిట్ల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ఒక్క మెడికల్ కళాశాల తప్ప అన్ని రకాల విద్యాసంస్థలకు కేంద్రంగా మారిందన్నారు. జాతీయ స్థాయి సంస్థలు ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం మనందరికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. విద్యార్థులు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. పరిస్థితులను గాడిలో పెట్టడానికి సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరగక శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్ కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు.

# మూతబడిన ప్రభుత్వ వైద్యశాల గేట్లను పునరుద్ధరించాలి

**(షణ్ముఖ వెలుగు,పెద్ద దోర్నాల, జులై 15)**



మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం రోగులు, డెలివరీ కేసులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద దోర్నాల మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలోనికి రావాలంటే గేట్లు ఎక్కడ ఉన్నాయని పేషెంట్లు అడుగుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలను కోటిన్నర లక్షలతో నిర్మించారు కానీ, లోనికి రావాలంటే స్థానిక రోగులు, గిరిజన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని చుట్టుపక్కల నల్లమాలలోని జీవిస్తున్న చెంచు గిరిజనులు ప్రభుత్వ వైద్యశాలకు ఎమర్జెన్సుగా రావాలంటే, వెళ్లాలంటే ఒక గేటు ఉండటంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వైద్యశాలకు 108వాహనం, తల్లి బిడ్డల ఎక్స్ప్రెస్ రావాలన్న, పోవాలన్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాల కాంపౌండ్ గోడకు గతంలో 2గేట్లు ఉన్నాయి. ఆ గేట్లను స్థానికులు మూత వేసిన షాపులు పెట్టి నెల రెంట్లకు ఇచ్చారు. ఆ షాపులను తొలగించి ఆ రెండు గేట్లను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు, చెంచు గిరిజనులు కోరుతున్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ నాగ మహేశ్వరికి మండల నాయకులు, ఇరువురు పార్టీ నాయకులు అందరు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బట్టు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కళ్ళే ఏడుకొండలు, పొందుగుల రామిరెడ్డి, బాలు నాయక్, చాట్ల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బింగినపల్లి పంచాయతీ కార్యదర్శి మృతి

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**
**కార్యదర్శి శ్రీనివాసులు సేవలు మరువలేం**

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 15)**



మండలంలోని బింగినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సోమవారం నాడు అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బింగినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు గ్రామ పంచాయతీ తరపున ఆయన సేవలు ప్రతి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంతో ఉపయోగించుకున్నారని గ్రామపంచాయతీ ప్రజలు చెప్పకుంటున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల లోపే బింగినపల్లి గ్రామ సచివాలయం కార్యాలయం వద్దకు వచ్చి ముందుగా గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న స్వీపర్లను పిలిపించి ఆయా వార్డుల్లో సంబంధించిన పారిశుద్ధ్యాన్ని శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శి స్వీకర్లకు తెలిపారు. ఎంతో ఓర్పు నేర్పు సహనంతో పంచాయతీ ప్రజలకు శ్రీనివాసరావు సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. శ్రీనివాసరావు మృతి చెందిన విషయం గ్రామపంచాయతీ ప్రజలకు తెలిసిన వెంటనే ఒక్కసారిగా అవాక్కయ్యారు. అయితే ఏ చిన్న పని మీద గ్రామ సచివాలయం వద్దకు వెళ్లిన ప్రతి ఒక్కరికి ఎంతో ప్రేమగా ఆప్యాయంగా శ్రీనివాసరావు వారిని కూర్చొని పెట్టి వారికి సంబంధించిన పనులను అక్కడికక్కడే పరిష్కరించి ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు. ఏది ఏమైనా మంచి ప్రభుత్వ ఉద్యోగిని బింగినపల్లి గ్రామ ప్రజలు కోల్పోయారని ప్రజలు చెప్పుకుంటున్నారు .రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వర్గీయ కార్యదర్శి శ్రీనివాసరావుకి వచ్చే అన్ని విధాలుగా ఆర్థికపరంగా తమ కుటుంబ సభ్యులకు వెనువెంటనే సహకరించే విధంగా సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని బింగినపల్లి గ్రామపంచాయతీ ప్రజలే గాక ఇతర గ్రామపంచాయతీ ప్రజలు కూడా ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ బింగినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మృతి చెందిన విషయం గ్రామపంచాయతీ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముందు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దూరం**
**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మాధవీలత**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 15)**

జిల్లాలో విస్తృతముగా వర్షాలు పడుతున్నవి దానివలన తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు అయిన అతిసార ,టైఫాయిడ్ , పచ్చకామెర్లు, కీటక జనిత వ్యాధులు అనగా మలేరియా ,డెంగీ,చికున్ గున్యా మొదలగు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమారు, డాక్టర్ మాధవీలత జిల్లా మలేరియా అధికారి ప్రజలకు సూచించారు. ప్రభుత్వం వారు సూచించిన నియమ, నిబంధనలు, నివారణ పద్ధతులను తప్పకుండ పాటించాలన్నారు. తొలుత కాచి చలార్చిన నీటిని, క్లోరినేషన్ చేసిన నీటిని తాగాలన్నారు. అన్ని ఆహార పదార్థములపై మూతలు ఉంచి అప్పుడే వండిన ఆహారపదార్థములను భుజించాలన్నారు. భోజనమునకు ముందు బహిర్భుమికి వెళ్లిన తరువాత సబ్బుతో శుభ్రముగా కడుక్కోవాలన్నారు. ఎవరికైనా మూడుసార్లు మించి విరోచనములు అయినట్లు అయితే వెంటనే ఓ.ఆర్.ఎస్. ద్రావణమును తాగాలన్నారు. వెంటనే సమీపములలో పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు తీసుకుని వెళ్లి డాక్టర్ సూచన మేరకు మందులు వాడాలన్నారు. కీటక జనిత వ్యాధుల నివారణకై ఇంటి పరిసరాల్లో ఇంటిలో వరం రోజులు మించి నీరు నిల్వ ఉంచరాదన్నారు. అట్లు నీరు ఉన్నచో వెంటనే ఆ నీటిని పారవేయాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించి నీటినిల్వ ప్రాంతాలను దోమలు వ్యాప్తి చెందకుండా ఆ నీటిలో కిరోసిన్ కానీ ఇంజన్ ఆయిల్ కానీ కొన్ని చుక్కలు వేసి దోమలు అభివృద్ధి చెందకుండా ప్రాథమిక దశలోనే నివారించవచ్చన్నారు. ఆరుబయట నిద్రించువారు దోమతెరలు వాడాలన్నారు. ఎవరికీ అయినను రెండు రోజులు నుంచి తీవ్రమైన జ్వరము లేదా చలి ఉన్నట్లు అయితే వెంటనే గ్రామములోని ఆశా లేదా ఏఎన్ఎం లేదా యం.యల్.హెచ్.పి, కు తెలియా చేసి వెంటనే స్వత్వర చికిత్య పొందాలన్నారు. అత్యవసరమైన వారికీ సహాయం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ట్రోల్ ఫ్రీ నెంబర్ 9515324799 అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు 24/7 సేవలు వినియోగించుకోవాలని కోరారు.

# మరోసారి టీడీపీ మోసం చేయాలని చూస్తోంది

**అదే జరిగితే వైసీపీ ప్రజల పక్షాన పోరాటం**
**వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 15)**

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, హంజా హుస్సేనీ, పెర్నిటి కోటేశ్వర్‌రెడ్డితో కలిసి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల రూపాయలు చొప్పున ఇస్తానని చెప్పిన చంద్రబాబు నేడు యూ టర్న్ తీసుకున్నారన్నారు. ఇటీవల పాఠశాల విద్య అధికారులు విడుదల చేసిన జీవో నెంబర్ 95 లో పిల్లలను స్కూలుకు పంపిన ప్రతి తల్లికి 15 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రెస్ మీట్‌లు పెట్టించి పోరాటానికి దిగడంతో చంద్రబాబు వెనక్కి తగ్గాడని తెలిపారు. ఇది పేద ప్రజల పక్షాన ప్రతి పక్షంలోనూ జగన్ మోహన్ రెడ్డి విజయం సాధించారన్నారు. అదేవిధంగా ఒకసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు షర్మిలకి హితవు పలికారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు పై గత ప్రభుత్వం పోలీస్ కస్టడీకి తీసుకోవడంపై.. తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడిపై, ప్రభుత్వం 307 కేసు బనాయించడం దారుణమన్నారు. పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న రఘురామకృష్ణంరాజును గతంలో పోలీసులు అరెస్టు చేస్తే ఆవిషయంలో మాజీ సి యం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై నేడు 307 కేసులు నమోదు చేయడం రాజకీయ కక్షేనన్నారు. రెండేళ్ల క్రితమే రఘురామకృష్ణం రాజు ఈ విషయంపై సుప్రీంకోర్టుకు వెళ్లినప్పటికీ సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టి వేసిందన్నారు. అలాంటిది పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనకు సంబంధించి నేరుగా నాటి ముఖ్యమంత్రి మీద ఏకంగా 307 కేసు పెట్టడం దేశంలో ఎక్కడా జరగదు, జరగలేదని అన్నారు.

గత ఎన్నికల్లో టిడిపి కూటమి... ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి జిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను తెస్తామని హామీ ఇచ్చింది. అలాంటి ప్రక్రియ చేపట్టకుండా..తిరిగి జిపిఎస్‌ను అమలు చేసే విధంగా జీవో విడుదల చేయడం ఉద్యోగాలను మోసం చేయడమేనన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలను ప్రతి విషయంలోనూ మోసం చేయాలని చూస్తుందన్నారు. ఇసుక ఉచితం అని చెప్పిన తెలుగుదేశంపార్టీ నేడు ట్రాక్టర్‌కు రూ.3,500 వసూలు చేస్తూ, ముక్కాలు ట్రాక్టర్ మాత్రమే నింపుతూ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేయాలని చూస్తే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేస్తుందన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com